


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 122 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 2 మే 2025 | వెల : 2-00



- 2.0 కు సర్వం సిద్ధం.. నేడు ప్రధాని చేతుల మీదుగా పనులకు శ్రీకారం
- రూ.49,040 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన.. మరో రూ.8 వేల కోట్ల పనులకూ పచ్చజెండా
- మధ్యాహ్నం 2.55కు గన్నవరం ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వెలగపూడికి
- వేదికపై మోదీ, బాబు, పవన్ సహా 14 మంది.. రెండున్నర గంటల పాటు ప్రధాని పర్యటన
- సభకు వచ్చే ప్రజల కోసం 8 వేల బస్సులు.. అడ్డంకులు అధిగమించి అడుగు ముందుకు
- నాడు రాజధాని నిర్మాణానికి ప్రధాని శ్రీకారం.. నేడు అదే మోదీ చేతుల మీదుగా పునరుద్ధరణ
- జగన్ కారణంగా ఐదేళ్ల కాల హరణం.. కూటమి రాగానే మళ్లీ అమరావతిపై దృష్టి
- ఇక పరుగు తీయనున్న రాజధాని పనులు



# అమరావతికి జయం!

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. శుక్రవారం అమరావతి నిర్మాణ పనులకు మోదీ చేతుల మీదుగా శ్రీకారం చుట్టనున్నారు. రూ.49,040 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. వీటితో పాటు మరో రూ.8 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. శుక్రవారం మధ్యాహ్నం కేరళలోని తిరువనంతపురం నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని మోదీ గన్నవరం రానున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో వెలగపూడి చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సభా వేదిక వద్దకు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారు. ప్రధాన వేదికపై పరిమితంగా 14 మంది వీఐపీలు కూర్చునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వస్తున్నారు. వారి కోసం 8 వేల బస్సులు ఏర్పాటు చేశారు. రాజధాని చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాలకే మొత్తం 6,600 బస్సులు కేటాయించారు.

**మంత్రుల బృందం పర్యవేక్షణ**

ప్రధాని సభ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రుల బృందం నిరంతరాయంగా పర్యవేక్షిస్తోంది. ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని వెల్లడించింది. పర్యవేక్షణకు నియమితులైన పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్‌తో కూడిన మంత్రుల బృందం గురువారం సభావేదిక ప్రాంగణంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లను సమీక్షించింది. అనంతరం ప్రధాన సభా వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు తరలి రానున్నారని, వేసవి దృష్ట్యా సభకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు విస్తృతమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ప్రతి బస్సుకు ఒక ప్రభుత్వ అధికారిని ఇన్‌చార్జిగా పెట్టడంతో పాటు 25 బస్సులకు ఒక ప్రత్యేక ఇన్‌చార్జి అధికారిని నియమించినట్టు చెప్పారు. ఎక్కడా ఆటంకాలు కలగకుండా సభాస్థలికి చేర్చే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. బస్సులు బయలుదేరే సమయంలోనే అల్పాహారం, తాగునీరు ఇవ్వడంతో పాటు దారి మధ్యలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ పార్కింగ్ ప్రాంతాల్లో కూడా భోజన వసతి కల్పించామని, సభానంతరం తిరిగి గమ్యస్థానాలకు బయలుదేరే ముందు రాత్రి భోజనం కూడా అందిస్తామని అన్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల ప్రజలు సుమారు 34 వేల ఎకరాలను ఇచ్చారని, వారందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే సీఎం ఆదేశాల మేరకు రాజధాని రైతులకు ఆహ్వానాలను అందించామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. అమరావతి పనుల పునఃప్రారంభానికి వస్తున్న ప్రధాని కార్యక్రమానికి గతంలో ఎన్నడూ లేని రీతిలో అద్భుతమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి అమరావతి రాజధానిని నాశనం చేసిందన్నారు. తిరిగి అమరావతి పనులను ప్రారంభించుకోవడం రాష్ట్రమంతా గర్వించదగ్గ పరిణామమన్నారు.

- మిగతా 3లో



## మీకు అండగా ఉంటాం

- ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయి
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తాం
- ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉంది
- భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుంది
- భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది
- ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి



అమరావతి పునఃప్రారంభోత్సవానికి

## ఏర్పాట్లు పూర్తి

- రాజధాని కోసం అమరావతి ప్రాంత రైతులు చేసిన త్యాగం మరువలేనిది
- రాజధాని పునఃప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబు వారిని స్వయంగా ఆహ్వానించారు
- అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తయింది

ఉపాధి హామీ పథకం


## దేశానికి ఒక వరం

- జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారింది
- సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారు
- వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి"
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**స్వర్ణసాగరం మంగళగిరి**

ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో పవన్ కల్యాణ్ ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందన్నారు. సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10,669 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్ల వ్యయం అయిందని వివరించారు. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేసినట్లు - మిగతా 3లో



## ఎవరినీ వదిలిపెట్టం..

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వార్నింగ్!
- 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారు
- మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటే
- ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుంది
- ఇది మోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టదు

పారిశ్రామికీకరణతోనే

# రాష్ట్రాభివృద్ధి



**స్వర్ణసాగరం నెల్లూరు**

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. వారిని దృష్టిలో పెట్టుకొనే రూ.వేల కోట్ల ఆదాయం వదులుకొని ఇసుకను ఉచితం చేశామని తెలిపారు. రైతులు, పేదలు, కార్మికుల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, - మిగతా 3లో

- 50 ఎంఎస్‌ఎంఈ పార్కులప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం
- ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలి
- ఎంఎసఎంఈ పార్కుల్లో ప్లగ్ అండ్ ప్లే విధానం
- పరిశ్రమల స్థాపనకు ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి
- దరఖాస్తులు పరిశీలించి జూన్‌లో కొత్త పింఛన్లు
- రైతులకు మూడు విడతల్లో రూ.20 వేలు సాయం
- 'తల్లికి వందనం' కింద ప్రతి బిడ్డకూ రూ.15 వేలు
- రాష్ట్రంలో 35 లక్షల బంగారు కుటుంబాల ఎంపిక
- ఆదుకోవడానికి మార్గదర్శులు ముందుకు రావాలి
- ఆత్మకూరు ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు పిలుపు




## బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!

- కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం!
- ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది.
- మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు వెల్లడి
- నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం

# మీకు అండగా ఉంటాం






**ఢిల్లీ:** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలకు తాము అండగా ఉంటామని అమెరికా స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. గురువారం హెగ్సే కు ఫోన్ చేసి మాట్లాడారు రాజ్‌నాథ్ సింగ్ . ఈ క్రమంలోనే పాకిస్తాన్ కు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందనే చరిత్ర ఉందనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు రాజ్ నాథ్. ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సే కు తెలిపారు రాజ్ నాథ్. దీనిలో భాగంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తామన్నారు హెగ్సే. ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉందని హెగ్సే పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుందని ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

**పాకిస్తాన్ కవ్వింపు చర్యలు..**

కాగా, నియంత్రణ రేఖ(ఎల్‌ఓసీ)తోపాటు అంతర్జాతీయ సరి హద్దు వెంబడి పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలు ఆగడం లేదు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎల్‌వోసీ దగ్గర వరుసగా ఏడోరోజూ(గురువారం) పాక్ కాల్పులు జరిపింది. కుప్వారా, యూరి, అఖ్నూర్ సెక్టార్‌లో పాక్ కాల్పులను భారతసైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఎల్‌ఓసీ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లం ఘించడం ఇది వరుసగా ఏడోరోజు కావడం గమనార్హం.

మరో వైపు అరేబియా సముద్రంలో యుద్ధవాతావరణం నెల కొంది. భారత్, పాకిస్థాన్‌లు యుద్ధనౌకలను మోహరించాయి. గుజరాత్ పోరుబందర్ వద్ద భారత్ యుద్ధనౌకలు.. సైనిక సన్నద్ధతలో భాగంగా విన్యాసాలు చేస్తున్నాయి. బుధవారం సైతం ఎల్‌ఓసీలో పాక్ కాల్పులు కొనసాగగా... భారత జవాన్లు ప్రభావవంతంగా బదులిచ్చారు. జమ్మూకశ్మీర్‌లో నాలుగు సరిహద్దు జిల్లాల్లో కవ్వింపు చర్యలు కొనసాగాయి. చిన్నపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతుండడంతో ప్రాణనష్టం జరగడం లేదని అధికారులు పేర్కొన్నారు.

పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. సింధూనది జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ సైన్యం ఆగ్రహంతో రగిలిపోతోంది. సరిహద్దులో భారత సైన్యమే లక్ష్యంగా నిత్యం కాల్పులకు దిగుతోంది. దీన్ని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. అదే సమయంలో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది.

## ఎవరినీ వదిలిపెట్టం..



పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారన్నారు. ప్రభుత్వం వారిపై బలంగా పోరాడుతుందన్నారు. మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటేన న్నారు. ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది మోదీ సర్కార్ అనీ.. ఎవరినీ వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారికి తప్పనిసరిగా శిక్ష పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతమైనా.. వామపక్ష తీవ్రవాదం ఉన్న ప్రాంతం అయినా, కశ్మీర్‌పై ఉగ్రవాద నీడ అయినా ప్రభుత్వం అందరికీ బలమైన సమాధానం ఇస్తుందన్నారు. ఎవరినీ వదిలిపెట్టబోమని.. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 140 మంది భారతీయులే కాకుండా ప్రపంచం మొత్తం భారత్‌లో నిలుస్తుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచంలోని అన్ని దేశాలు ఐక్యంగా ఉన్నాయన్నారు. ఉపేంద్రనాథ్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బోడో సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా వారి భాష, సంస్కృతి, అభివృద్ధి కోసం పోరాడిన చిన్న తెగులకు ఈ విగ్రహం కీలకమైందన్నారు. బోడోఫా విగ్రహం బోడో సమాజంపై మాత్రమే కాకుండా అన్ని చిన్న తెగలపై కూడా గౌరవాన్ని పెంచుతుందన్నారు.

## సొంత ప్రపంచంలో బతుకుతున్నారు..
# బాబా రాందేవ్‌పై కోర్టు అసహనం






**ఢిల్లీ:** ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హమ్‌దార్ద్ సంస్థకి చెందిన రూ అఫ్జాపై మరో వీడియో విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము అలా చేయకూడదని ఆదేశించినప్పటికీ.. అవమానకరమైన వ్యాఖ్యలతో రూ అఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించారని, ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొంది.

రాందేవ్ బాబా కొత్త వీడియో విషయాన్ని హమ్‌దార్ద్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దానికి జస్టిస్ అమిత్ బన్సాల్ తీవ్రంగా స్పందిస్తూ.. రామ్‌దేవ్ ఎవరి నియంత్రణలో లేరని ఆయన చేష్టలు బట్టి అర్థమవుతోంది. ఆయన తన సొంత ప్రపంచంలో బతుకుతున్నారు అని వ్యాఖ్యానించారు. అయితే ఆయన తన ఆలోచనలను తనలోనే ఉంచుకోవాలని, వాటిని బయటకు వ్యక్తపరచవలసిన అవసరం లేదని జడ్జి వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆయన ఉల్లంఘించారనేది స్పష్టం అవుతోందని.. కాబట్టి కోర్టు ధిక్కరణ కింద ఆయనకు తమ ఎదుట హాజరు కావాలని నోటీసులు జారీ చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. తాజా వీడియోలను సోషల్ మీడియాలోని అన్ని ప్లాట్‌ఫారంల నుంచి తొలగిస్తామని బాబా రాందేవ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనికి సంబంధించిన వారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఈ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి వాదనలు వింటామని జస్టిస్ అమిత్ బన్సాల్ తెలిపారు. పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేసే క్రమంలో.. హయ్‌దార్ద్ రూఅఫ్జాను తక్కువ చేస్తూ బాబా రామ్‌దేవ్ తీవ్ర చేష్టకు దిగారు. రూఅఫ్జా ద్వారా వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపిం చారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అవి టాయిలెట్ క్లీనర్‌లని, వాటి నుంచి ప్రజలను రక్షించడమే తమ ఉద్దేశమంటూ వ్యాఖ్యానించారు.

అలాగే.. అదే ఈ గులాబ్ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే.. గురుకులాలను నిర్మించవచ్చు. పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చని మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్ద్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయినా కూడా ఆయన మరో వీడియో విడుదల చేయడంతో కోర్టు అగ్గిమీద గుగ్గిలం అయ్యింది. ఇదిలా ఉంటే.. పతాంజలి ఉత్పత్తుల విషయంలో రామ్‌దేవ్ బాబా కోర్టు మెట్లెక్కడం ఇదేం కొత్త కాదు. గతంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల వ్యవహారంలో పతంజలి ఆయుర్వేద్ సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటనల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని వారు కోర్టుకు విన్నవించారు. ఆ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

## బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!




ఓటర్ల జాబితాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యంతంగా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానించనున్నట్లు వెల్లడించింది. మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది. నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం ఉందని.. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ జనరల్ నుంచి వచ్చిన సమాచారంతో వెంటనే బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారాన్ని ధ్రువీకరిస్తారని ఈసీ తెలిపింది. దాంతో చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి వేగంగా తొలగించేందుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల నిబంధనలు-1960 ప్రకారం.. జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారం తెలుసుకునేందుకు వీలుందని చెప్పింది. అలాగే, ఓటర్ల సీనియర్, స్టార్ నంబర్ స్లిప్‌లో ప్రముఖంగా కనిపించేలా ఓటర్ స్లిప్‌ని సవరించింది. ఆయా నంబర్ల ఫాంట్‌ని పెంచనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలిగ్గా గుర్తించవచ్చని చెప్పింది. పోలింగ్ అధికారులు సైతం జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే అవకాశం ఉంటుందని చెప్పింది. అదే సమయంలో బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఎన్నికల సంబంధిత విధులను నిర్వహిస్తున్న సమయంలో, ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలు బీఎల్‌ఓలను గుర్తించేందుకు ఐడీ కార్డులు ఉపయుక్తంగా ఉంటాయని చెప్పింది. అయితే, ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్న సమావేశంలో ఎన్నికల కమిషన్ మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలు వచ్చే బిహార్ ఎన్నికలకు ముందు అమలులోకి తీసుకువచ్చేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది.

## పహల్గాం ఉగ్రదాడిపై విచారణ..
# పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిపై న్యాయ విచారణ చేపట్టాలన్నా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యలకు భారత సైనికులు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయొద్దని సూచించింది. ఈ సందర్భంగా ఆ పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇది చాలా సున్నితమైన అంశం. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు. దేశం పట్ల బాధ్యతాయుతమైన విధిని నిర్వహించండి. మేము దర్యాప్తు చేసే నిపుణులం కాదు. దేశంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నడవాల్సిన తరుణమిది' అంటూ పిటీషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. అదే సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం పిటిషనర్‌ను హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వద్దని కోరారు. అనంతరం, సుప్రీంకోర్టు ఆదేశాలతో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

**దేశం పట్ల మీకు బాధ్యత లేదా?**

సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పిల్ దాఖలు చేసే ముందు బాధ్యతతో వ్యవహరించండి. మీకు దేశం పట్ల బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల భద్రతపై ఆందోళనతో ఈ పిల్ దాఖలు చేసినట్లు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాశ్మీరీ విద్యార్థులపై దాడులు పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కాశ్మీరీ విద్యార్థుల కోసం**

అదే సమయంలో విద్యార్థులకు అండగా జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల్ని ప్రస్తావించారు. పహల్గాం దాడి తర్వాత సీఎం ఒమర్ అబ్దుల్లా ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల రక్షణ దిశగా చర్యలు తీసుకున్నారని, జమ్మూ కశ్మీర్ మంత్రులను ఇతర రాష్ట్రాల మంత్రులతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారనే విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఆ పిల్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు విముఖత వ్యక్తం చేసింది. ఇది సరైన సమయం కాదు. ప్రతి పౌరుడు దేశానికి అండగా నిలుస్తున్న వేళలో ఇలాంటి పిల్‌లు దాఖలు చేయడం సరైన చర్య కాదు' అని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఖ

## అంతర్జాతీయ విమానాశ్రయాన ఘనంగా మేడే వేడుకలు

**నిర్వహించిన ఎయిర్పోర్ట్ ప్రీపెయిడ్ టాక్సీ నాయకులు**

**రేణిగుంట స్వర్ణసాగరం మే 01**





ఏర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్ మాట్లాడుతూ, ప్రపంచ కార్మికుల దినోత్సవం నాడు కార్మికుల మధ్యలో కార్మిక దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేరుపేరునా ప్రతి ఒక్కరికి కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ కలియుగదైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి దేశ విదేశాల నుంచి మనతిరుపతి ఎయిర్పోర్ట్‌కి యాత్రికులు వస్తుంటారు వారిని తిరుపతి ఏర్పోర్ట్ నుంచి వారి వారి గమ్యస్థానాలకు చేర వేస్తుంటారు. వచ్చిన యాత్రికులను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచి సౌకర్యాలు అందిస్తున్నారని కొనియాడారు. ఇదేవిధంగా యాత్రికులతో సఖ్యతతో మర్యాదపూర్వకంగా ప్రయాణం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎయిర్పోర్ట్ సిఐఎస్ఎఫ్ కమాండో బహుదూర్, సి.ఎస్.ఓ రాజేంద్రప్రసాద్, కమర్షియల్ డిపార్ట్మెంట్ మేనేజర్ కచప్, టర్మినల్ మణిదీప్, సునీల్ కుమార్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ కిరణ్ కుమార్ గౌరవ అధ్యక్షులు ఎస్ షఫీ, ఎస్ రిజ్వాన్, కే సైఫుల్ల ఏర్పోర్ట్ ప్రీపెయిడ్ టాక్సీ అధ్యక్షులు ఎస్ షబ్బీర్, సెక్రటరీ ఎస్ షరీఫ్, లీగల్ అడ్వైజర్ యూనియన్, పెద్దలు మరియు సభ్యులు, పాల్గొన్నారు.

# పారిశ్రామికీకరణతోనే రాష్ట్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

పార్టీ జెండాలోని గుర్తులు కూడా వారినే సూచిస్తాయని వివరించారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో గురువారం ఆయన పర్యటించారు. 'పేదల సేవలో ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా నెల్లూరుపాలెం గిరిజన కాలనీలో సామాజిక పింఛన్లను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అక్కడి గిరిజనులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

అనంతరం నారంపేట వద్ద ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించారు. అక్కడినుంచే రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న 11 ఎంఎస్ఎంఈ పార్కులకు ప్రారంభోత్సవాలతోపాటు మరో 39 పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు చేశారు. ప్రజా వేదిక సాక్షిగా ఒక మార్గదర్శిని, ఒక బంగారు కుటుంబాన్ని అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ, ముందుగా కార్మిక లోకానికి 'మే డే' శుభాకాంక్షలు తెలిపారు. 'రాష్ట్రంలో 88శాతం మంది అసంఘటిత కార్మికులు ఉన్నారు. వారిలో 67శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వచ్చేదారిలో భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడాను. వీరందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది' అని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఇసుక దొరక్క కార్మికులు ఉపాధి కోల్పోయారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి ఆదాయం కంటే కార్మికుల సంక్షేమమే ముఖ్యమని, అందుకే ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చామని స్పష్టం చేశారు. కార్మికుల కోసం గుంటూరు, శ్రీసిటీల్లో 100 పడకల ఆసుపత్రి, కర్నూలులో 30 పడకల ఆసుపత్రులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా ఏం చెప్పారంటే..

### 175 నియోజకవర్గాల్లోనూ...

పారిశ్రామికీకరణతోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం. అందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఎంస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఒక్క నారంపేట పార్కులోనే రూ.250కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయి. తద్వారా 2,500 మంది ఉపాధి లభిస్తుంది. మొత్తం 20లక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో సాగుతున్నాం. ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. భవిష్యత్ ఏఐ రంగానిది. టాటా సంస్థ సహకారంతో విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరు పతి,



అనంతపురం ప్రాంతాల్లో డేటా హబ్‌లు ఏర్పాటు చేస్తు న్నాం. యువత ఆలోచనల్లో మార్పు రావాలి. పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్లగ్ అండ్ ప్లే విధానం తీసుకొస్తున్నాం. ఇక్కడ షెడ్లు, విద్యుత్, నీటి వసతి కల్పిస్తాం. మార్కెటింగ్ కూడా ప్రభుత్వమే గైడ్ చేస్తుంది. ఆసక్తి ఉన్నవారు నేరుగా వచ్చి పరిశ్రమ స్థాపించుకోవచ్చు. పరిశ్రమల స్థాపనకు స్థానిక ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి. అప్పుడే ప్రజలు మళ్లీ ఓట్లు వేస్తారు. రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే మా లక్ష్యం. రైతులే వారి భూములను ఇండస్ట్రియల్ పార్కులుగా మార్చుకోవచ్చు. పదెకరాల్లోపు అయితే నానో పార్కు, 10-100 ఎకరాల్లోపు అయితే ఎంఎసఎంఈ పార్కు, 100 ఎకరాలపైన అయితే మేజర్ పార్కు ఏర్పాటు చేసుకోవచ్చు. అందుకు అవసరమైన అన్ని సహకారాలతో పాటు నిధులు కూడా అందిస్తాం. తద్వారా వచ్చే ఆదాయాన్ని మాత్రం రైతులే తీసుకోవచ్చు. అభివృద్ధిని సహించలేని వ్యక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఏ రాష్ట్రంలోనూ లేనంతగా 84లక్షల పింఛన్లు ఇస్తున్నాం. ఏటా రూ.33,100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతిపక్షాలైనా సరే ఇది నిజం కాదని చెబుతాయా..? సవాల్ విసురుతున్నా. జూన్ నుంచి కొత్త పింఛన్లు ఇస్తాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. రైతులకు కేంద్రం ఏటా మూడు విడతల్లో రూ.6 వేలు ఇస్తోంది. మేము మిగిలిన రూ.14 వేలను మూడు విడతల్లో అందిస్తాం. తల్లికి వందనం మీద అపోహలొద్దు. ప్రతీ బిడ్డకూ రూ.15వేల చొప్పున తల్లులకు అందిస్తాం. కోత ఉండదు. మెగా డీఎస్సీ పూర్తిచేసి బడులు తెరిచేలోపు టీచర్ల భర్తీ పూర్తి చేస్తాం.

### మార్గదర్శులు ముందుకు రావాలి

పేదలను వృద్ధిలోకి తెచ్చేదుకు 'మార్గదర్శి-బంగారు కుటుంబం' అనే ఉన్నత ఆలోచనను అమల్లోకి తీసుకొచ్చాం. గతంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పిలుపునిచ్చినప్పుడు అనేక మంది ముందుకొచ్చారు. ఇప్పుడు కూడా మార్గదర్శులు ముందుకు రావాలి. రాష్ట్రంలో 35 లక్షల బంగారు కుటుంబాలను ఎంపిక చేశాం. వారికి మార్గదర్శులుగా ఉండేందుకు 5-10 లక్షల కుటుంబాలను ఎంపిక చేస్తున్నాం.

# ఐదేళ్ల పాటు పోరాటం

**అమరావతి :** అమరావతి రాజధాని నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి పనులు వేగవంతం కానున్నాయి. గత అనుభవాల దృష్ట్యా అమరావతి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు సీఎం చంద్రబాబు. అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్నారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ప్రతిపాదనలు తయారుచేసి కేంద్రానికి నివేదించనున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని శాశ్వతం చేయాలని చూస్తున్నారు చంద్రబాబు. ఇదే విషయాన్ని చంద్రబాబు అమరావతి రైతులకు స్పష్టం చేశారు. ఎటువంటి అపోహలు వద్దని.. మీ భవిష్యత్తుకు నేను అండగా ఉంటాను అని.. అందుకు తగ్గట్టు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటానని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. రాజధాని రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో అందరి ఆమోదంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు నాటి సీఎం చంద్రబాబు. దాదాపు 33 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా అమరావతి రాజధానికి ఇచ్చారు. 2017 లో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు ప్రారంభించింది టిడిపి సర్కార్. కానీ అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నిధుల సమీకరణ, నిర్మాణాల విషయంలో ఇప్పటిలా సహకారం కేంద్రం నుంచి లభించలేదు. అదే సమయంలో రాజకీయంగా కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండేది. ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబును డిఫెన్స్ లో పెట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అలా 2018లో కేంద్రాన్ని విభేదించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు చంద్రబాబు. 2019 ఎన్నికల్లో మూల్యం చెల్లించుకున్నారు. బిజెపిని విభేదించి ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని పూర్తిగా



నిర్వీర్యం అయింది. జగన్ సర్కార్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అప్పటినుంచి అమరావతి రైతులు పోరాట బాట పట్టారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అమరావతి టు తిరుపతి, అమరావతి టు అరసవెల్లి పేరిట అమరావతి రైతులు యాత్ర చేపట్టారు. ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు దేవుడి ప్రాపకం కోసం కూడా పరితపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతి పై రైతులు ఆశలు వదులుకున్నారు. అటు అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తెరపైకి తెచ్చి అమరావతిని నిర్వీర్యం చేశారు. కానీ పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం సైలెంట్ గా ఉండిపోయింది. రాజకీయ కారణాలతో కనీసం స్పందించలేదు. దీంతో అమరావతి రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అందుకు తగ్గట్టుగానే కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్రం సైతం గతం కంటే భిన్నంగా సాయం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తోంది. కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాలని టిడిపి ఒత్తిడి చేస్తోంది. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి కేంద్రానికి నివేదించనున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని పదిలం చేయాలని చంద్రబాబు మాస్టర్ ప్లాన్ వేశారు. అదే విషయాన్ని అమరావతి రైతులకు చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకోవైపు అదనపు భూముల సేకరణకు సంబంధించి కూడా ఎటువంటి అపోహలు వద్దని.. అన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు చెప్పడం విశేషం.

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా...

**విశాఖపట్టణం :** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కూటమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు. వారిద్దరితో అసలేం మాట్లాడారో..? ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. కూటమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా కూటమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్‌కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట. దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ?ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని?దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ కూడా చెప్పారట. దీంతో ఇద్దరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ-బీజేపీ అభ్యర్థిగా రాజు గెలుపొందారు. ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకే రాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటల యుద్ధం తారస్థాయిలో ఉండేదట.

## అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**అమరావతి:** రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏపీ మంత్రులు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు మాట్లాడారు. రాజధాని కోసం అమరావతి ప్రాంత రైతులు చేసిన త్యాగం మరువలేనిదని మంత్రి నారాయణ అన్నారు. రాజధాని పునఃప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబు వారిని స్వయంగా ఆహ్వానించారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రధాని మోదీ అమరావతికి చేరుకుంటారని ఆయన తెలిపారు.

అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తయిందని మంత్రి పయ్యావల కేశవ్ తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సభకు వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. అధికారులతో కలిసి సమన్వయంతో ముందుకెళ్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## సింహాచలం ఘటన.. ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం



-మొదటిపేజీ తరువాయి

బాధాకరం. జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యం. ప్రచార పిచ్చి ప్రమాదానికి కారణం అయింది. వీఐపీలకు దర్శనం కల్పించడం మీద ఉన్న శ్రద్ధ భక్తులకు సౌకర్యం కల్పించడంపై లేదు. ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు చనిపోవడం చాలా బాధాకరం. మంత్రులు చందనోత్సవాన్ని చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా జరుపుతామన్నారు. సింహాచలంపై ఏడుగురు గురు భక్తులు చనిపోయిన సంఘటన ఎన్నడు జరగలేదు. మరణాలపై చంద్రబాబు చాలా తేలికగా మాట్లాడుతున్నారు. మరణాలపై ఆయనకు చీమ కుట్టినట్లు కూడా లేదు. మరణాలపై ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం. సింహాచలం ప్రమాద ఘటనపై ప్రభుత్వ అధికారులతో విచారణ జరిపితే ఏమి లాభం?. ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణ ఎందుకు వేయలేదు. జ్యుడీషియల్ కమిటీతో విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయి. అందుకే వైఎస్సార్‌సీపీ తరఫున మేం డిమాండ్ చేస్తున్నాం. కమిటీ ముందు కాంట్రాక్టర్ నిజాలు చెప్పాడు. నాలుగు రోజుల్లో గోడ కట్టామని చెప్పారాయన. ఆ గోడకు డిజైన్, టెండర్ లేవు. కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేసిన వాళ్ళు ఎవరో తెలియాలి. దేవాలయాలు భక్తులు అంటే చాలా నిర్లక్ష్యం కనిపిస్తుంది. చంద్రబాబు ఎప్పుడూ అధికారంలో ఉన్న ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయి. కొండపై 7 మంది చనిపోతే కనీసం శుద్ధి చేయాలనే ఆలోచన ఉండాలి కదా. మరణాలు తరువాత సంప్రోక్షణ చేయడం మన సంప్రదాయం. ప్రమాద ఘటనపై పరామర్శకు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు రాలేదు?. జనసేన కార్యకర్త అయితేనే పవన్ పరామర్శ చేస్తారా?. మిగతా వారిని పరామర్శించరా?. ప్రభుత్వంలో ఉండి మీరు చేయాల్సిన పనిని వైఎస్ జగన్ చేస్తున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. చనిపోయిన వారి కుటుంబాలకు పార్టీ తరుపున 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నాం అని బొత్స అన్నారు.

## ఉపాధి హామీ పథకం దేశానికి ఒక వరం

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. "పల్లె పండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. దీని వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తోంది. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగే ఉపాధి శ్రామికులు కూడా గొప్పవారే. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాల్జేశారు. మద్య నిషేధమంటూ వచ్చి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా లభిస్తుందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే వచ్చే పరిహారాన్ని రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ మేరకు పవన్ సమక్షంలో ఎస్‌బీఐతో పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు.

## ప్రధాని పర్యటనపై కోటి ఆశలు

**విజయవాడ :** అమరావతి రాజధాని పునర్నిర్మాణానికి సంబంధించి కీలక ఘట్టం ప్రారంభం కానుంది. మే 2న ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అయితే అమరావతి రాజధానికి సంబంధించి ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి సరైన సాయం అందుతూ వస్తోంది. బడ్జెట్లో నిధుల కేటాయింపు తో పాటు కీలక ప్రాజెక్టులను సైతం కేంద్రం మంజూరు చేసింది. అయితే ఇప్పుడు నేరుగా మోదీ అమరావతిలో అడుగుపెడుతుండడంతో.. భారీ వరాలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నుంచి ప్రధానికి వినత్తులు అందినట్లు సమాచారం. ప్రధాని అమరావతి వేదికగా కీలక ప్రకటన చేస్తారని అంచనాలు కూడా ఉన్నాయి. అయితే గత అనుభవాల దృష్ట్యా.. అమరావతికి నిధులు ఇస్తారా? లేకుంటే వేరే రూపంలో సాయం ప్రకటిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. 2017లో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ప్రధాని నరేంద్ర మోడీ ఆ సమయంలో తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం హాజరయ్యారు. అప్పట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ భారీ వరాలు ప్రకటిస్తారని అంతా భావించారు. నిధులు ప్రకటిస్తారని కూడా అంచనా వేశారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. పవిత్ర నదుల నుంచి తెచ్చిన నీరు, మట్టితో సరిపెట్టారు. అటు తరువాత విపక్షాల నుంచి సటైర్స్ వినిపించాయి. విపక్ష నేతలు ప్రధాని తీరును తప్పుపట్టారు. 2018లో ఎన్డీఏ నుంచి చంద్రబాబు బయటకు వచ్చిన సమయంలో సైతం దీనిపై మాట్లాడారు. మరోసారి అటువంటి పరిస్థితి ఉండదని.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ సమయంలో కేంద్రం ప్రత్యేక నిధులు ప్రకటిస్తుందని ఎక్కువమంది ఆశాభావంతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ శంకుస్థాపనకు సమయం ఆసన్నమవుతోంది. ప్రధాని పర్యటన కోసం ఏపీ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. స్వాగత ఏర్పాట్ల నుంచి బహిరంగ సభ కోసం ప్రత్యేకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. లక్షలాదిమందితో సభ ఏర్పాటుకు కసరత్తు కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రధాని అమరావతి కేంద్రంగా చేసే ప్రసంగం పై ఆసక్తి నెలకొంది. తప్పకుండా వరాలు ప్రకటిస్తారన్న నమ్మకం ఏపీ ప్రజల్లో ఉంది. అయితే అమరావతికి ప్రధాని నరేంద్ర మోడీ రావడం ఇది రెండోసారి. అయితే రెండోసారి శంకుస్థాపనకు ప్రధాని రావడం ఏపీ బీజేపీ( నేతల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు ప్రత్యేక విన్నపం మేరకు మోడీ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. అయితే ప్రధాని వస్తున్నందున పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఏపీకి అమరావతి రాజధానిగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా మారడంతో.. ఇతోధి కంగా సాయం చేయాలని ప్రధాని మోడీకి ఎప్పటికీ చంద్రబాబు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రధాని మోదీ సైతం అమరావతి కోసం భారీ వరం ప్రకటించే అవకాశం ఉందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో సాగుతోంది.

# కొత్త పెన్షన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 01**

కూటమి ప్రభుత్వం అర్హులైన వారికి క్రొత్త పెంక్షన్స్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు.ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గురువారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి నగర్ కాలనీలో ఉదయం 06:00.గంటలు నుండి ఇంటింటికి వెళ్లి సచివాలయం సిబ్బంది ద్వారా ఆయన పెంక్షన్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత పొందిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ పంపిణి చేయడం జరిగింది.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని అర్హత కలిగి కొత్త పెన్షన్ల మంజూరు కొరకు చాలామంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.పెన్షన్ వారి కుటుంబానికి ఆర్థిక భరోసాని ఇస్తుంది కావున వారికి ప్రభుత్వం చొరవ చూపి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేసినట్లయితే వారి కుటుంబాలలో ఆర్థిక భరోసా మరియు అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లుగా ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు.ఈ మధ్యకాలంలో 60 సంవత్సరములు పూర్తయ్యి పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని దాని వలన పెద్దగా ఉపయోగం లేదని, చాల ామంది భర్త చనిపోయిన వారు వికలాంగులు మరియు వృద్ధు లు కొత్త పెన్షన్ మంజూరు కొరకు ఎదురుచూ స్తున్నా రని,వారికి ఆర్థిక వ్యవస్థ తీరాల ంటే వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.అలాగే డయాలసిస్ పెన్షనర్ల విషయ ంలో ప్రభుత్వం వారికి వస్తున్న పెన్షన్లు ఆపి అర్హతపై విచారణ చేస్తున్నారని అలా కాకుండా పెన్షన్లు ఇస్తూ విచారణ జరిపి అనర్హులను గుర్తించి వారికి పెన్షన్ ఆపితే బాగుంటుంది,కావున ప్రభుత్వం పెన్షనర్ల విషయంలో చాలా జాగ్రత్తగా మరియు స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షనర్లకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరినారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అడ్మిన్ సునీల్ కుమార్, మనోహర్,పద్మ,లక్ష్మి, స్థానిక నాయకులు గోపాల్ అంజయ్య శ్రీను మురళి తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలి

## న్యాయ సేవాధికార సంస్థ

**కనిగిరి స్వర్ణసాగరం మే 01**

కార్మికుల శ్రేయస్సు కోసం చట్టాలపై కార్మికులకు అవగాహన ఉండాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయ సేవాధికార సంస్థ,కార్మిక శాఖ,గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రసంగిస్తూ కార్మికు హక్కుల పరిరక్షణ,ప్రయోజనాలు,పథకాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు తెచ్చిందని, చట్టాలు,శాసనాలపై కార్మికులకు అవగాహన ఉండాలని సూచించారు. కార్మిక చట్టాలపై శ్రామికులు చైతన్యవం తులైతేనే వారికి ఉన్న హక్కులు, ప్రయోజనాలను పొందగలుగుతారన్నారు.చట్టాలు, శాసనాలు, పరిహారం పొందడం, ఇ-నామినేషన్, ఇ-శ్రమ్ కార్డు, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టాల గురించి కార్మికులు సమగ్రంగా తెలుసుకోవాలని కోరారు. ఇ-శ్రమ్ కార్డును, లేబర్ కార్డును ప్రతి కార్మికుడు తీసుకోవాలని,అప్పుడే వివిధ పథకాలు ,బీమా వర్తిస్తుందని, లేబర్ కార్డు లేకపోతే పనికి కూడా అర్హత ఉండదని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బారాయుడు తెలిపారు. అసంఘటిత కార్మికుల చట్టాలు, హక్కులు మరియు అందుబాటులో ఉన్న సామాజిక భద్రతా పథకాల గురించి అవగాహన పెంచడ ంపై వారం రోజులు పాటు ప్రచార కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.బార్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ మహమ్మద్ మాట్లా డుతూ కార్మికులకు హ క్కుల తోపాటు బాధ్యతలు ఉంటా యని, వాటిని సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరముందన్నారు.కార్మికులకు ఎలాంటి న్యాయ సహాయం అవసరమైన కనిగిరి కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# "కాకాణిజాడ" తెలియని 'ఖాకీలు'

## విలుకానిపల్లిపింఛన్ల పంపిణీసభలో టిడిపి యువ నేత సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మే1**

రాష్ట్ర మాజీ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి అదృశ్యంపై జాడ కనిపెట్టలేని స్థితిలో ఖాకీలుగాలిస్తున్నట్లు సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమారుడు రాజగోపాల్ రెడ్డివ్యంగ్యాస్త్రాలు విసిరారు మండలంలోని విలుకాని పల్లి గ్రామంలోగురువారం రాష్ట్ర సర్పంచులఫోరం కార్యదర్శిస్థానిక గ్రామ సర్పంచ్ గోపిరెడ్డిపావనిభర్త వెంకటేశ్వర్లుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించినపింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారుపింఛన్లు పంపిణీ అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు పింఛన్ల సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాగా వాటిని అంచలంచెలుగా పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారుగ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రచ్చబండ ఏర్పాటు చేశామనిదీని ద్వారా కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం అన్నారుకూటమిపాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు .వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు ప్రతిరోజుపసలేని విమర్శలు చేస్తూకేసులకు భయపడి అజ్ఞాతంలో ఉన్న మాజీ మంత్రి కాకాణిజాడ కనిపెట్టలేక పోలీసులు గాలిస్తున్నారని వ్యంగ్యంగా చమత్కరించారు.అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం అన్ని రంగాలలో ముందుకు పోతున్నట్లు యువనేత తెలిపారు రాజగోపాల్ రెడ్డికి స్థానికులు స్వాగతం పలికి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్రఎంపీడీవో వెంకటేశ్వర్లుమండలప్రధాన కార్యదర్శిముత్యాల శ్రీనివాసులు తిరుపతి పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు మన్నెం జితేంద్రనరుకూరు ఎంపీటీసీ కొణతం రఘు బాబుటిడిపి నేతలు త్రోవగుంట శివయ్యవల్లభనేని ప్రసాద్ చావకోటయ్య చావా కోటయ్య నాయుడు రమేష్ గుడ్లూరు వెంకయ్య నాయుడు చేవూరు శ్రీనివాసులునెల్లిపూడి సుధాకర్ భరత్ రెడ్డి చింతాసీతారామయ్య సుమ న్ వెంకటేశ్వర్లుజీవరత్నంపేడూరు రమేష్ఎస్ శ్రీనివాసులు రాఘవయ్య టిడిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కొత్తపాలెం హరిజనవాడ స్మశాన రహదారి ఆధునీకరణ



## పనులు ప్రారంభించిన టిడిపి నేత మాజీ సర్పంచ్ చేవూరు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరంమే 1**

మండలంలోని కొత్తపాలెం గ్రామంలో హరిజనవాడ నుంచి స్మశాన రహదారి మార్గాన్ని వెడల్పు చేసి రోడ్డు నిర్మాణం పనులు గురువారం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ పద్మావతి భర్త చేవూరు శ్రీనివాసులు మాట్లాడుతూ స్మశానానికి పోయే రహదారి మార్గం ఇరుకుగా ఉండడంతో సమస్య తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ రహదారిని ఆధునీకరించి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని సంప్రదించగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసుకోమని చెప్పడంతో ఈ పనులు ప్రారంభించినట్లు శ్రీనివాసులు తెలిపారు

ఈ రహదారి గ్రామస్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారుకొత్తపాలెం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శ్రీనివాసులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ప్రారంభ పనులలో ఉపసర్పంచ్ శ్రీహరి చంద్రమోహన్ గ్రామస్తులున్నారు

# హాట్సన్ పాల డైరీ డ్రైవర్ హఠాన్మరణం



**పూతలపట్టు మండలం స్వర్ణ సాగరం మే 1**

పూతలపట్టు మండలంలోని హట్సన్ కంపెనీకి చెందిన పాల వ్యాను డ్రైవరు పూతలపట్టు పోలీస్ స్టేషన్ సమీపంలో వ్యాన్ ఆపి పరుగు పరుగున ప్రైవేటు ఆసుపత్రి వద్దకు వచ్చాడు. అక్కడికి వచ్చిన వెంటనే కుప్పకూలి మరణించాడు. అక్కడున్న ఆర్ఎంపీ డాక్టర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి శవ పంచనామ నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు తమిళనాడులోని తిరువారం డిస్టిక్ ఎస్ ఎస్ నల్లూరు మైలాడవరం చెందిన మది అలగన్ (52)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రిన్సిపాల్ యుగంధర్ రెడ్డికి డాక్టరేట్

**వి కోట స్వర్ణ సాగరం మే 1:-**



చిత్తూరు జిల్లా వి.కోటమండలం స్థానిక సివిఆర్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మేకల యుగంధర్ రెడ్డి కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం లో కామర్స్ విభాగం నందు పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. ఆంధ్రప్రదేశ్ లో చిన్న తరహా పరిశ్రమల సమస్యలు దృక్పథాల అంశంపై వారు సమర్పించిన వ్యాసానికి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. వి కోట పట్టణంలో విద్యారంగంలో గత 30 సంవత్సరాలుగా సి వి ఆర్ ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా సేవలందిస్తూ , ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. వారికి డాక్టరేట్ రావడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పుర ప్రముఖులు, వారి శిష్య బృందం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 01**

వైయస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ని దుశ్శాలువ తో సత్కరించి,పుష్పగుచ్ఛము అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# కార్మికుల సమస్యల కోసం ఐక్యంగా పోరాడుదాం




**కనిగిరి స్వర్ణ సాగరం మే 01**

మే డే ను పురస్కరించుకుని కనిగిరి పట్టణంలో సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు ఆధ్వర్యంలో కార్మిక శ్రేణులు గురువారం భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ సుందరయ్య భవనం నుంచి సుగుణావతమ్మ హాస్పిటల్ సెంటర్, నాజ్ సెంటర్, ప్రకాశం రోడ్డు, పామూరు బస్టాండ్ సెంటర్, ఆర్డీవో ఆఫీస్ సెంటర్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా సిఐటియు జెండాలను ఆయన ఆవిష్కరించారు.కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు.అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి,కృష్ణమూర్తిలు పాల్గొని ప్రసంగించారు. సిఐటియు నాయకులు ఎస్కే బషీర, ప్రసన్న, శాంతకుమారి, నరేంద్ర, ఏడుకొండలు, మాలకొండయ్య, సిహెచ్ ప్రసాద్, మార్క్, బొర్రయ్య, పద్మ, రమాదేవి, సీత, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీడప్ స్కిల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి స్వర్ణసాగరం మే 01**

మహిళలు ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పొందాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహ రెడ్డి పేర్కొన్నారు.గురువారం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ టిడిపి కార్యాలయంలో సీడప్ స్కిల్ కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఉపాధికి సంబంధించిన పోస్టర్స్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెడుతుంది.కనుక ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీడప్ స్కిల్ ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం

**కాణిపాకం మే 1 స్వర్ణ సాగరం**



కాణిపాకం స్వామి వారి నిత్య అన్నదానం కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం – 1,00,116 రూపాయలు, దాత విజయ లక్ష్మమ్మ , వారి కుటుంబ సభ్యులు నెల్లూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసి సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# అంతిమ విజయం శ్రామిక వర్గానిదే... కనిగిరి లో ఘనంగా మేడే వేడుకలు

## ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 01**

ప్రపంచ వ్యాప్తంగా అంతిమ విజయం శ్రామిక వర్గాన్నిదేనని పెట్టుబడిదారి వర్గం తన ఉనికిని కోల్పోతుందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను కనిగిరి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి సిపిఐ కార్యాలయం వరకు కార్మికులతో భారీ ర్యాలీని నిర్వహించారు.అనంతరం ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్ స్థానిక దర్శించ భవనం వద్ద మే డే ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ యాసిన్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో కార్మికుల బలిదానాల ఫలితంగా నేడు కార్మిక శ్రామిక కర్షక వర్గాలకు 8 గంటల పని దినంగా కల్పించడం జరిగిందన్నారు.రోజుకి 16 గంటల నుంచి 20 గంటల వరకు వీరి చేత వెట్టి చాకిరీ చేయించడంతో విసుకు చెందిన కార్మిక, శ్రామిక వర్గాలు 1886 మే 1న చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం 3 లక్షలకు పైగా కార్మికులు సమ్మె చేయడం జరిగిందన్నారు.కార్మికులు సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీఖున ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను జరుపుకోవడం జరుగుతుందన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ నాడు కార్మికుల చేత గాలి, వెలుతురు లేనటువంటి ఫ్యాక్టరీలలో వెట్టి చాకిరి చేయించేవారని అన్నారు.గుజ్జుల బాలిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పందిటి మోహన్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి నాయకులు కామ్రేడ్ నాసర్వలి, అధ్యక్ష కార్యదర్శులు అశోక్, కోటయ్య,కిరణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి విజయమ్మ ,దీపిక ,శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్లు ఇంటి వద్దనే పంపిణీ చేయాలి కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

## కలెక్టర్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 01**



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం రేణిగుంట మండలం, తూకివాకం పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి తో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల ను 2,61,230 మంది ఫించన్ దారులకు సుమారు 111.84 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఎంతగానో ఆసరాగా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తుకివాకం గ్రామ పంచాయితీ నందు విశ్వనాథరెడ్డి వృద్ధాప్య పెన్షన్ రూ.4000, విభిన్న ప్రతిభావంతులు అయిన గంగాధరం, మునెమ్మ, మునికుమార్ వారికి రూ.6000, వితంతు పెన్షన్ కింద రాధమ్మ, మహా లక్ష్మమ్మ రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ ట్రైనీ కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు తమ జీవనోపాధికి ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విష్ణు చిరంజీవి, తాసిల్దారు సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# ధనుంజయ నాయుడు పెద్దకర్మలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



**ఐరాల మే1 స్వర్ణసాగరం**

ఐరాల మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు పెద్దకర్మ కార్యక్రమానికి పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ హాజరయ్యారు. గురువారం మధ్యాహ్నం నాంపల్లె గ్రామం లో జరిగిన ధనుంజయ నాయుడు పెద్దకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధనుంజయ నాయుడు పార్టీకి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్ బాబు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**ఐరాల మే 1 స్వర్ణ సాగరం**

ఐరాల మండలంలొ పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం . గురువారం ఐరాల మండలంలో శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ, బంగారుపాలెం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఐరాల మండలం లోని పాతపాలెం, ఒంట్రి వారిపల్లి, రెడ్డివారి పల్లి, పెద్ద గొల్లపల్లి, బేస్తపల్లి 5 గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. నిన్న దివిటి వారి పల్లి, 35 యర్లం పల్లి , గుట్ట కింద పల్లి, జంగలపల్లి 4 గ్రామాలు లో జరిగింది.త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువు గారు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితం లో జ్ఞానమార్గం ను అనుసరించ వలసిందిగా కోరడం జరిగింది.భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని , త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు.కార్యక్రమం లో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి.సురమౌళి సుమలత, కొండమ్మ, హర్షవర్ధన్, సాయి తేజస్విని, కిరణ్, గౌతమి, నవ్య శ్రీ, సునీల్, శ్రీదేవి, రితీష్, సుభాష్, వసుంధర, లత, మోక్ష శ్రీ, కృష్ణ, నరసింహ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం





**పూతలపట్టు స్వర్ణసాగరం మే 1**

శ్రీ పూతలపట్టు మండలంలోని గురువారం మండలంలో పలు గ్రామాలలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవుల సందర్భంగా "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" దుత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు పూతలపట్టు మండలం లోని వడ్డార్ల పల్లి, వావిల తోట, ఈడిగ పల్లి, వెంకటాపురం, చిన్న అగ్గరం పల్లి, పాపనాయుడు పల్లి, చెరువు ముందర కండ్రిగ, మూర్తి గాని ఊరు, లక్ష్మయవూరు, గోపాల కృష్ణ పురం, పాలకూరు 11 గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది.త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు.,వాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది., అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. గ్రామస్తులకు గురువు గారు రచించిన 101 త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలు గురించి వివరించి వారి జీవితం లో జ్ఞానమార్గం ను అనుసరించ వలసిందిగా కోరడం జరిగింది.. భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16,17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారం అని , త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు.

కార్యక్రమం లో త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవాసమితి దుత్తలూరు అధ్యక్షుడు, బంగారు పాలెం, కుప్పం కమిటి సభ్యులు జి.ప్రసాద్ గారు గారు, జి సుధాకర్, సి హెచ్ నాగరాజు, జి పెంచల రత్నం ఎం నాగమ్మ వై మహేందర్ డి రమణారెడ్డి, కె వెంకట సుబ్బమ్మ, పీ.పూర్ణిమ, జి మల్లీశ్వరి, ఎస్. రత్తమ్మ, జ్యోత్స్న , వెంకటమ్మ లు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చాను

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..
- కొడవలూరు మండలం గుండాలమ్మ పాళెంలో 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం.
- రాష్టాభివృద్ధి కోసం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షలతో గుండాలమ్మ పాళెం గ్రామంలో శ్మశానవాటిక నిర్మిస్తాం.
- ప్రభుత్వం అధికారికంగా వారానికోసారి గ్రీవెన్స్ నిర్వహిస్తే తన నివాసంలో కోవూరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి రోజు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం.
- కోవూరు నియోజకవర్గంలో 3 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న చంద్రబాబు నాయుడు.
- గుండాలమ్మ పాలెం లో పెన్షన్ల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి...
- పల్లంరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘన విజయం..





**కోవూరు స్వర్ణ సాగరం మే 1:**

"ప్రజాసేవ చేయడానికే నేను రాజకీయాల్లోకి వచ్చాను" అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గుండాలమ్మ పాళెం గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గుండాలమ్మ పాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పల్లంరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. స్థానికుల సమస్యలను ఓపికగా విన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పునరుద్ఘాటించారు. మహిళలకు మూడు ఉచిత సిలిండర్లు, మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ. 20 వేల ఆర్థిక సహాయం వంటి పథకాలను ప్రస్తావించారు. రానున్న జూన్ నెలలో 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. గత ఐదేళ్లుగా స్తంభించిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నారని ఆమె అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేయడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని చెప్పారు. పంచాయతీరాజ్, విద్యాశాఖ మంత్రులుగా పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు బాధ్యతలు స్వీకరించాక గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖలో సమూల మార్పులు వచ్చాయని తెలిపారు.

విజన్ 47 లక్ష్యాన్ని సాధించేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గంలోని అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3 కోట్ల ఆర్థిక సహాయం అందించిన మానవతావాది చంద్రబాబు అని ఆమె కొనియాడారు. ప్రభుత్వం వారానికి ఒకసారి గ్రీవెన్స్ నిర్వహిస్తుంటే, తన నివాసంలో ప్రతిరోజూ ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల ఇంచార్జ్‌లపై కొందరు చేస్తున్న ఆరోపణలను ఆమె ఖండించారు. నాయకుల మధ్య సమన్వయం కోసమే ఇంచార్జ్‌లను నియమించామని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీలతో పాటు వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. 25 లక్షలతో శ్మశానవాటికను నిర్మిస్తామని గుండాలమ్మ పాళెం గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, సర్పంచ్ దివ్యారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, జెడ్పీటీసీ సరోజనమ్మ, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జిల్లా టీడీపీ నాయకులు జీవీఎన్ శేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి, సాయిమోహన్ రెడ్డి, సుజిత్ కుమార్ రెడ్డి, జనసేన నాయకులు నక్క శివకృష్ణ, బీజేపీ నాయకులు చేకూరి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల ఆదేశాలు బేఖాతరు

**పెళ్లకూరు స్వర్ణసాగరం మే 1**



జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా వాటర్ షెడ్ నిర్మాణ పనులు నాసిరకంగా చేస్తుండడంపై స్థానికులు గుర్రం ఉంటున్న ఘటన పెళ్లకూరు మండలం పెన్నేపల్లి లో చోటు చేసుకుంటుంది. మండలంలోని పెన్నేపల్లి గ్రామానికి త్రాగునీరు సరఫరా చేసే వాటర్ షెడ్డు ను అదే గ్రామంలో ఉన్న ఓ పరిశ్రమ వాహనాలు రాకపోకల సమయంలో ప్రమాదవశాత్తు ఢీకొనడం జరిగింది. దాంతో వాటర్ షెడ్ నిర్మాణం దెబ్బతినడంపై గ్రామస్తులు గ్రీవెన్స్ లో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దాంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో వాటర్ షెడ్ నిర్మాణ పనులు చేపట్టిన కంపెనీ యాజమాన్యం నిబంధనల పాటించకుండా నామమాత్రంగా పనులు చేస్తున్నది. వాటర్ షెడ్ నిర్మాణపు పనులను ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిబంధనలు మేరకు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయినప్పటికీ పరిశ్రమ యాజమాన్యం నిబంధనలు పట్టించుకోకుండా నాసిరకంగా పనులు చేస్తుండడంపై గ్రామస్తులు గుర్రుమంటున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనల మేరకు వాటర్ షెడ్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

# తోటపల్లి గూడూరులో ఘనంగా మేడే వేడుకలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 1

మండలంలోని ఇసుక పాలెం నరుకూరు పాపిరెడ్డిపాలెం గ్రామాలలోసిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మే డే ప్రాధాన్యతను కార్మిక ఐక్యతను గూర్చి వివరించారు. భారీ ర్యాలీ నిర్వహించారుశాఖ కార్యదర్శి బండి శౌరి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిపారు. జెండా ఆవిష్కరణలు గావించారు. రైతు సంఘ జిల్లా అధ్యక్షులు పులిగొండ్ల శ్రీరాములు ప్రారంభించిన ర్యాలీలోజిల్లా కార్యదర్శి మూలం రమేష్ జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు మారు బోయిన రాజా సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ పరశురామయ్య ఏ గోపి గౌడ్ శంకరయ్య అన్నం పరశురామయ్య రేవతి మధుసూదనమ్మ మస్తానమ్మ అన్నం పుట్ట య్య ఎం వెంకట శేషయ్య మోచెర్ల రాథయ్య ఇన మాలకొండయ్య పచ్చ మధు వేగూరు వెంకయ్య కే రమణమ్మకార్మిక సంఘా ల నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వి. కోటలో హామాలీల ఆధ్వర్యంలో ఘనంగా 132 "మేడే" సంబరాలు.



వి కోట స్వర్ణ సాగరం మే 1:-

చిత్తూరు జిల్లా వీకోట మండలంహమాలి కార్మికుల సంక్షేమకోసం " హమాలి కార్మికుల కు ప్రత్యేక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని వి కోట మండలంలో సభ ఏర్పాటు చేశారు.1886 సంవత్సర ము లో మే 1 వ తేదీ అమెరికా లో ని చికాగో నగరం లో 8 గంటల పనిదినం కోసం ప్రారంభం అయిన పోరాటం ప్రపంచం మొత్తానికి విస్తరించి ప్రపంచ కార్మికులు 8 గంట ల పనిని సాధించుకొని విజయం సాధించడమే కాకుండా అనేక కార్మిక చట్టాలు సాధించిన కార్మికులు ప్రతి సంవత్సరము మే 1 వ తేదీన కార్మికుల హక్కుల కోసం,దోపిడీ సమాజానికి వ్యతిరేకం గా ప్రతిన పూనే రోజు మే డే యని హామాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. చైతన్య నేడు వికోట లో హామలీ ల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మే డే సమావేశం లో మాట్లాడు తూ హమాలి కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొదటిగా అంబేద్కర్ సర్కిల్ లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య హమాలీ యూనియన్ అధ్యక్షులు సంపత్, జిల్లా కార్యదర్శి తంగరాజ్, వి కోట కార్యదర్శి అరుణ్, నాయకులు దాము, స్వామినాదన్, భాస్కర్ ల ఆధ్వర్యంలో.వైఎస్ఆర్ సర్కిల్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. హామలీల కష్టాలను దృష్టిలో ఉంచుకొని అ సంఘటీత కార్మికులకోసం సంక్షేమ బోర్డు ను సాధించే వరకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విన్నర్స్ బెస్త పల్లె రన్నర్స్ చిన్నవెంకటంపల్లె

ఐరాల మే 1 స్వర్ణసాగరం

ఐరాల మండలంలో అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ .ఐరాల మండలం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలు గా మహాత్మ జ్యోతిరావుపులే, మన్యశ్రీ కన్షిరాం , బాబా సాహెబ్ అంబేద్కర్ గార్ల జయంతులు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ జరపడం జరుగుతుంది.అందులో భాగంగా ఈ సంవత్సరం మార్చి 15 న ప్రారంభించి మే 1 వ తేదీన ఈ రోజు ఫైనల్ మ్యాచ్ జరిగింది ఈ టోర్నమెంట్ లో ఐరాల మండలం లోని 44 గ్రామాలు , పూతలపట్టు మండలం నుంచి 2 గ్రామాలు పాల్గొన్నాయి. బెస్తపల్లె తో చిన్నవెంకటంపల్లె ఫైనల్ మ్యాచ్ మిట్టమాదిపల్లె, వై.ఎస్ గేట్ డైరీ వెనకాల గ్రౌండ్ లో జరిగింది ఫైనల్ విన్నర్ గా బెస్తపల్లె రన్నర్స్ గా చిన్నవెంకటం పల్లె నిలిచారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిలుగా సీనియర్ దళిత నాయకులు వెంకటరత్నం ,అవార్డ్ రవి,నటరాజ, మహేష్ స్వెరో ,రాజేంద్ర , ప్రమోద్, సోము ,దేవ, రాజశేఖర్, వెంకట స్వామి,కిషోర్, విచ్చేశారు.. రెండు టీమ్స్ కి మెడల్స్ మరియు ట్రోఫీ లను అం దచేసి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మ్యాచ్ తిలికిం చడం విచ్చేసిన వారికి బోజన ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ టోర్నమెంట్ విజయవంతం గా నిర్వహించిన నిర్వహులు వినోద్ కుమార్ మరియు పవన్ ను అధినందిం చరు .ఐరాల మండల అంబేద్కర్ యువజన సంఘం సహకారం తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలు గా ఐరాల మండల యువత ఆధ్వర్యంలో విజయవంతం గా జరిపిం చడానికి సహకరిస్తున్న ఐరాల మండల యువత కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు

## ఉభయకర్తలుగా సర్పంచ్ ఉచ్చూరు జీవనా రెడ్డి, సాయి వెంకటేష్ రెడ్డి

## 350 మంది భక్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం ఓజిలి మే 01:

మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర

నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకఢా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం సర్పంచ్ ఉచ్చూరు జీవనా రెడ్డి, సాయి వెంకటేష్ రెడ్డి లు ఉభయ కర్తలు గా వ్యవహరించి 350 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# జోహార్ కార్మిక వీరులకు ఘనంగా మేడే వేడుకలు

## లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేసేలా పార్టీలకతీతంగా అన్ని కార్మిక సంఘాలు కృషి చేయాలి

## భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ సైదా

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 01

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్ర ంలో గురువారం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని మొదటి జెండాను శాంతి స్తూపం వద్ద అధ్యక్షుడు షేక్ సైదా ప్రధాన కార్యదర్శి వినాయకరావు ఎగరవేయగా రెండవ జెండాను టౌన్ హాల్ వద్ద ఉపాధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు( పెద్దబ్బాయి),గౌరవ అధ్యక్షులు మన్యం సైదులు,సహాయ కార్యదర్శి అయితగాని నర్సింహారావు ఎగరవేశారు.మూడవ జెండాను కోశాధికారి ఏలియా మేస్త్రి రాడ్ బెండింగ్ వెంకన్న సెంట్రింగ్ నాగుల్ మీరా సెంట్రింగ్ హుస్సేన్లు పిట్టల రమేష్ లు నాలుగు జెండాను పవనపుత్ర హౌసింగ్ పెయింటర్స్ అధ్యక్షుడునాయుడు పెయింటింగ్ వర్కర్స్ తో కలిసి ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ ప్రపంచ భవన నిర్మాణ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు అత్యధిక కార్మికులు ఫ్యాక్టరీలు పరిశ్రమలు హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్నా లేబర్ ఆఫీస్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. లేబర్ ఆఫీస్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా పార్టీలకతీతంగా అన్ని కార్మిక సంఘాలు కృషి చేయాలన్నారు.మే డే ను విజయవంతం చేసిన భవన నిర్మాణ కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ నాగుల్ మీరా,రాధారెడ్డి, రాడ్ బెండింగ్ శ్రీను,టైల్స్ నాగయ్య కర్నే శీను,రాడ్ బెండింగ్ సైదులు తదితరులు పాల్గొన్నారు.







# జనసేన పార్టీ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం



ముత్తుకూరు స్వర్ణసాగరం మే 1

మండల కేంద్రంలో గురువారం కార్మిక దినం మేడే పురస్కరించుకొనిజనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బి సురేష్ నాయుడుఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్ర నిర్వహించారు ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూకార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. మే 1ప్రాధాన్యతను వివరించారు.కార్మికుల హక్కులు కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారుఅన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సంధూరి శ్రీహరి శీనుపి కిషోర్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# పాపానాయుడు పేట లో ఘనంగా కార్మిక దినోత్సవం వేడుకలు

ఏర్పేడు స్వర్ణ సాగరం:-



పాపానాయుడుపేట మరియు ఏర్పేడు గ్రామ కూడళ్లలో అంగరంగ వైభవంగా శ్రామికుల జెండా సిఐటియు ఆధ్వర్యంలో ఎగర వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాపా నాయుడు పేట మాజీ సర్పంచ్ తంబా. సుబ్రహ్మణ్యం ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలకు ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం ఉందని ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకురావాలని దురాలోచన చేస్తుందని దానికి సిఐటియు వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. ఏర్పేడు ఆటో స్టాండ్ వద్ద రంగయ్య మాట్లాడుతూ శ్రమ చేసే వారంతా ఏకమై ఒకే తాటి మీదికి రావాలని సిఐటియు కోరుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాంబాబు. బిల్డింగ్ వర్కర్స్ నాయకులు గిరి. బాబు. రవి. లగేజ్ ఆటో యూనియన్ మస్తాన్.బాలాజీ.వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# మధు ఆధ్వర్యంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



బంగారుపాళ్యం. స్వర్ణసాగరం.మే 1

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీలో గురువారం మేడే ని పురస్కరించుకుని పారిశుద్ధ కార్మికుల జిల్లా అధ్యక్షులు మధు ఆధ్వర్యంలో ఘనంగా సిఐటియు జెండా ఆవిష్కరించి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ కార్య కమంలో భవన నిర్మాణ కార్మికులు షబ్బీర్,గో విందు,సోము, ఉమాపతి, బాబు,పారిశుద్ధ కార్మికులు పొన్ను,రాజ్,బాలాజీ, కన్నయ్య,దాసు,మొగిలమ్మ,చిట్టెమ్మ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# హమాలీలా ఆధ్వర్యంలో మేడే వేడుకలు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 1

బంగారుపాళ్యం మండల కేంద్రంలో గురువారం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని హమాలీలా అధ్యక్షులు దేవా ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఏఐటియు జెండాల తో ఊరిగించారు.ఈ కార్యక్రమంలో హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పంపిణీ

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 1



బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీ నందు గురువారం తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీ ఉపస ర్పంచ్ లోకనాథ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జనార్ధన్ గౌడ్, జాకీర్,హరి,నాసిర్ ఖాన్,వార్డు నెంబర్ షబీర్,సోము,విజయ్,తదితరులు పాల్గొన్నారు

# ముదిరెడ్డి వారి వివాహా వేడుకలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్ధాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం మే 01



కనిగిరి పవిత్ర ఫంక్షన్ హాల్ లో జరిగే ముదిరెడ్ది నారాయణ రెడ్డి - సుజాత ల కుమార్తె జస్వంతీ వెడ్స్ ప్రతిన్ రెడ్డి ల వివాహం వేడుకల్లో కనిగిరి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మరియు వైసీపీ శ్రేణులతో కలిసి వధు వరులను ఆశీర్వాదించ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డీ,కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, డాక్టర్ ఆవుల కృష్ణరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, సిరుప గోవర్ధన్ రెడ్డి,తమ్మనేని సుజాత,పులి శ్రీనివాసులు రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# నూతన పశువుల తొట్టెలను పరిశీలించిన ఎంపీడీవో ధనలక్ష్మి



ఐరాల మే 1 స్వర్ణ సాగరం

నూతనంగా నిర్మించిన పశువుల తొట్టెలను పరిశీలించిన ఐరాల మండలం అభివృద్ధి అధికారి ధనలక్ష్మి. ఐరాల గురువారం మండలంలోని కామినాయన పల్లి గ్రామపంచాయతీ పరిధిలో వైయస్ గేటు మరియు గొల్లపల్లి గ్రామం నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల తొట్టెలను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి శ్యామల, తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు



పెళ్లకూరు స్వర్ణసాగరం మే 1.

రాష్ట్రంలో అర్హులందరికీ ఎన్టీఆర్ పెన్షన్ పథకం కింద ప్రతినెలా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వెల్లడించారు. గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో లబ్ధిదారులకు పెన్షన్ నగదును కృష్ణయ్య చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్ర బిందువైన రాజధాని నిర్మాణం పూర్తి చేయడమే టిడిపి కర్తవ్యం అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేసి మాట నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. రైతుల జీవనాడి అయినా పోలవరం ప్రాజెక్టును నిర్దేశించిన సమయానికి పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ఫించన్లు పంపిణీ చేసిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 1

పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లె గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా ఫించన్లను పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ పంపిణీ చేశారు గురువారం తగ్గువారిపల్లె గ్రామంలో జరిగిన ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా ఫించన్లను పంపిణీ చేసి లబ్ధిదారులతో ముచ్చటించి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తారీఖునే లబ్ధిదారులకు ఫించన్ల పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని అన్నారు. పేదలకు ఫించన్ల ద్వారా అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఈ సంక్షేమ పథకాలు ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యతను చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్,బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి జనార్థన్ గౌడ్,క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి. ధరణీ నాయుడు, తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు, చందు, జాకీర్,వార్డు మెంబర్ షబీర్,సురేంద్ర నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి

ఏర్పేడు స్వర్ణ సాగరం :-





ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామం మరియు బండారుపల్లి ఎస్ టి కాలనీ మన్నసముద్రం గ్రామం మరియు ఏర్పేడు మండల కేంద్రం నందు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం వృద్ధులు వితంతుల వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి అందజేసే కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు మరియు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని అందజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా పార్టీ అధ్యక్షురాలు కృష్ణవేణి గ్రామ పార్టీ అధ్యక్షులు సదా శంకర్ సుబ్రహ్మణ్యం యాదవ్ పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి నిరంజన్ గోల్డ్ మాన్ నాయుడు సుబ్బరామిరెడ్డి శంకర్ రెడ్డి ధనంజయులు వెంకటేష్ మురళి తదితరులు గ్రామపంచాయతీ కార్యదర్శులు శంకర్ గాయత్రి వీఆర్వో రమణ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి నగర్ పంచాయతీ సర్పంచ్ డివి రమణ జన్మదిన వేడుకలు..







తిరుపతి రూరల్:-

నిరాడంబరులు నిత్యం ప్రజలే దేవుళ్లు గా భావించి పంచాయతీ నందు ప్రజా సమస్యల కొరకు పరితపిస్తున్న సాయి నగర్ పంచాయతీ సర్పంచ్ డివి రమణ జన్మదిన వేడుకలు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, పంచాయతీ ప్రజలు, డ్వాక్రా మహిళలు, సంఘమిత్రులు,D V R యువతసంఘం సభ్యులు కలిసి పండగ వాతావరణం లాగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్నో జరుపుకోవాలని అభిమానులు కోరారు.అరుదుగా జరిగే ఒకే రోజు జన్మించిన సాయి నగర్ పంచాయతీ సర్పంచ్ డివి రమణ వారి కుమార్తె జోష్ణ కలియుగ దైవం ఆశీస్సులు, సాయి బాబా ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులుకు ఉండాలి అని పంచాయతీ ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు.అలాగే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం కొరకు ఒక సైనికుని వలె కృషి చేస్తున్న రమణన్నా పుట్టినరోజు మాకు అందరికి సంతోషకరమైన రోజు అని జన్మదిన వేడుకలు లో పాల్గొన్న వారు తెలిపారు. అనంతరం సర్పంచ్ డి వి రమణ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మాతృశ్రీ అనాధ ఆశ్రమం నందు కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది .

# అమరావతి నిర్మాణ పునః ప్రారంభ పూజా కార్యక్రమానికి తరలి వెళ్తున్న అశేష జనవాహిని...









బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం మే 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా మొదలు పెడుతున్న అమరావతి పునః ప్రారంభ పూజ కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల నుంచి స్వచ్ఛందంగా మహిళలు,రైతులు నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ అమరావతి బస్సు యాత్రకు బయలుదేరిన వారిని తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, ఎస్సై విశ్వనాథ నాయుడు, ఏపీఎం మునెయ్య, ఏపీవో దేవరీ, మండల నాయకులు కందేరి కార్తీక్ చౌదరి, సముద్రాల రవి నాయుడు, భాస్కర్ యాదవ్, ధనయ్య యాదవ్, మురళి,తదితరులు కొబ్బరికాయ కొట్టి బస్సు యాత్రను ప్రారంభించారు..

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



డా.మునీర్ అహ్మద్ షరీఫ్

మిర్యాలగూడ,స్వర్ణసాగరం, మే 01:

సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు.ప్రతి నెల మొదటి తారీకున మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో,నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో భాగంగా గురువారం,పతంజలి నిత్య యోగ సెంటర్ వారు మరియు,జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,అనంతరం తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలు నిర్వహిస్తూ దైనందిన జీవితంలో ఉపయోగపడే సాధారణ మెడిసిన్ అందజేశారు,ఉచిత వైద్య శిబిరాలతో పాటు రక్తదాన శిబిరాలు,ప్రతివేసవిలో మంచినీరు,మజ్జిగ పంపిణీలు లాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పతంజలి యోగ సెంటర్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ,ప్రతినిత్యం యోగా కూడా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని,మనిషి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలన్నారు.

# అర్హులందరికీ ఎన్టీఆర్ పెంక్షన్స్ పంపిణి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి

కనిగిరి స్వర్ణసాగరం మే 01




అర్హులందరికీ ఎన్టీఆర్ పెన్షన్ ప్రతినెలా పింఛన్లు పంపిణి చేయడం జరుగుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.గురువారం కనిగిరి మండలంలోని పేరంగుడిపల్లిలో పెంక్షన్స్ లబ్ధిదారులకు అధికారులతో కలిసి పెన్షన్ నగదును పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి కేంద్ర బిందువైన రాజధాని నిర్మాణం పూర్తి చేయడమే టిడిపి కర్తవ్యం అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేసి మాట నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పోలవరం ప్రాజెక్టును నిర్దేశించిన సమయానికి పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివ శంకర్ ఎంపీడీఓ సచివాలయం సిబ్బంది స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ పార్వతీ సమేత జలకంఠేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 1





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామ పరిధిలోని దేవరకొండలో వెలసిన స్వయంభు శ్రీ పార్వతీ సమేత జలకంఠేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగుతున్నాయి ఈ మహోత్సవానికి పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి, అమ్మవారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించి హోమాలు, ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూతలపట్టు నియోజకవర్గం ప్రజలందరికి స్వయంభు శ్రీ పార్వతీ సమేత జలకంఠేశ్వర స్వామి వారి కృప,అనుగ్రహం లభించి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్ధించినట్లు తెలిపారు. దేవరకొండ జలకంఠేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మొగిలి దేవరకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎంపీపీ జయప్రకాష్ నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీమతి సుచిత్ర జయప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు,హేమచంద్ర నాయుడు,మంజునాథ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుల అనుమతులు లేకుండా సభలు నిర్వహించవద్దు

ఎస్పి నరసింహ,

సూర్యాపేట,స్వర్ణసాగరం,మే 01:



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మే నెల 1వ తేది నుండి నెల రోజుల పాటు,30 పోలీస్ ఆక్ట్,అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ, తెలియజేశారు గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, మే 01 నుండి 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు.డీజే లు ఉపయోగించవద్దు అన్నారు.

# ‘హిట్ 3’లోని వయెలెన్స్‌ని ఎంజాయ్ చేస్తారు



“హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన ‘హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్’ రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. ‘హిట్: 3’లో యాక్షన్, వయెలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి” అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు. ‘హిట్ 3’ షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ‘హిట్ 3’ చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక ?పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయెలెన్స్ డిస్టర్బ్ చేసేలా ఉండదు. ‘సలార్’ సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు ‘హిట్ 3’ యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే ‘ఎ’ సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను. వయెలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. ‘జెర్సీ, హాయ్ నాన్న, దసరా’... ఇప్పుడు ‘హిట్ 3’... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. ‘హిట్ 3’ వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు. శైలేష్ కొలను ‘హిట్’ లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. ‘హిట్ 3’ అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా ‘ప్యారడైజ్’ కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

## దాని మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని ఉంది.. కాని ఎందుకు ఈ గొడవలు అంటున్న బన్నీ వాసు



అల్లు కాంపౌండ్ సపోర్ట్‌తో నిర్మాతగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు బన్నీ వాసు. నిర్మాతగా ఆయన తీసే సినిమాలకి ప్రేక్షకాదరణ బాగానే ఉంటుంది. ఇక సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన చేసే కామెంట్స్ కొన్ని వివాదాస్పదం కూడా అవుతుంటాయి. తాజాగా బన్నీ వాసు శాంతి సందేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సోషల్ మీడియా పేజ్‌లో బన్నీ వాసు.. ఓ విషయం మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని అనిపిస్తుంది. కాని ఇప్పుడు ఎందుకీ గొడవలు . శాంతి.. శాంతి.. శాంతి..!’ అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆయన దేనిపై తన అసహనాన్ని వెళ్లగక్కారనే దాని గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బన్నీ వాస్ ఏ అంశంపై ఇలాంటి కామెంట్ చేశారా అనే దానిపై చర్చ నడుస్తుంది.. అయితే.. ఇటీవల సింగిల్ ట్రైలర్‌లో కొన్ని డైలాగ్స్ వివాదానికి దారి తీయగా.. దీనిపైనే ఆయన పోస్ట్ పెట్టారని కొందరు ముచ్చటించుకుంటున్నారు. సింగిల్ మూవీ డైలాగ్ వివాదం ఏంటంటే ట్రైలర్‌లో.. శ్రీవిష్ణు ‘శివయ్యా..’ అని అరుస్తూ ఉంటాడు. దానిపై విష్ణు అసంతృప్తిగా ఉన్నారనే టాక్ వినిపించింది. అందుకు కారణం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌లో ఆయన శివయ్య అని గట్టిగా అరిచారు. దానిపై తెగ ట్రోలింగ్ నడిచింది. దానిని బేస్ చేసుకొనే సింగిల్’ ట్రైలర్‌లోనూ శ్రీ విష్ణు ‘శివయ్యా’ అంటూ వెటకారం చేసేలా అరవడం , ట్రైలర్ చివర్లో ‘మంచు కురిసిపోతుందని’ అంటూ శ్రీవిష్ణు డైలాగ్ చెప్పడం కూడా కొంత వివాదాస్పదం అయింది. వివాదం ముదురుతుంది అనుకున్న సమయంలో శ్రీ విష్ణు వీడియో విడుదల చేస్తూ.. కన్నప్ప టీమ్ మేము వాడిన డైలాగ్స్ కి హర్ట్ అయ్యారని తెలిసింది. అది కావాలని చేసింది కాదు. తప్పుగా కన్వే కావడంతో వెంటనే మేము స్పందించి ఆ డైలాగ్స్ తీసేస్తున్నాము. ఆ డైలాగ్స్ సినిమాలో కూడా ఉండవు. హర్ట్ చేద్దామనే ఉద్దేశం అయితే లేదు. ప్రజెంట్ జనరేషన్ వాడే సినిమా రిఫరెన్స్ లు, మీమ్స్ సినిమాలో ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాసెస్ లోనే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్ గార్ల డైలాగ్స్ కూడా వాడాము. ఒక పాజిటివ్ గానే కామెడిగానే ఇవన్నీ చేసాము. అలాంటివి మీకు ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే సారీ అని అన్నాడు.

## శర్వానంద్ పీరియాడిక్ ఫిలిం.. ‘భోగి’ కాన్సెప్ట్ వీడియో రిలీజ్



ఇరవై ఎకరాల్లో శర్వానంద్ ‘భోగి’ ఆరంభించారు. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి ‘భోగి’ టైటిల్ ఖరారైంది. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ పీరియాడికల్ యాక్షన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా మరో హీరోయిన్ డింపుల్ హయతి ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కాగా ‘ఫస్ట్ స్పార్క్’ అంటూ ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను విడుదల చేసి, ఈ సినిమాకు ‘భోగి’ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా, బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లుగా యూనిట్ వెల్లడించింది. “1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ–మహారాష్ట్రల ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో ‘భోగి’ సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రొడక్షన్ టీమ్ ఆరు నెలలు కష్టపడి, దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేశారు. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం. ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా చేస్తున్నారు” అని చిత్రబృందం పేర్కొంది.



## కింగ్... జాకీ... క్వీన్

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా ‘కేజేక్యూ: కింగ్ జాకీ క్వీన్’. 1990 నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ క్రైమ్ డ్రామాకు కేకే దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను హీరో నాని లాంచ్ చేశారు. ‘ఈ సిటీ, గన్ను... రెండూ ఒక్కటే. యవ్వని చేతిలో ఉండతో వాని మాట వింటది’, ‘మగాడు గెలుచుకుంటాడు. కానీ వాడు లాక్కుంటాడు. మరి... నువ్వేంటి?’ ‘పెద్దదైనా చిన్నదైనా రిస్క్ ఒక్కటే... చేసేదేదో పెద్దగా చేద్దాం... వాళ్లో.. మనమో...’ అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. రాజు పాత్రలో దీక్షిత్ శెట్టి, క్వీన్‌గా యుక్తి తరేజా, జాకీ ?త్రలో శశి ఓదెల నటించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ%-% “నాలో ఉన్న ప్రతిభను ?ోత్సహిస్తూ, నన్ను స?ోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం” అని తెలి?రు. “దీక్షిత్, శశి నాకు మంచి మిత్రులై ?ోయారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలి” అని చెప్పారు యుక్తి తరేజా. “ఈ సినిమా చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది” అని పేర్కొన్నారు శశి. “ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు (ఆడియన్స్) చూస్తేనే బాగుంటుందని నా ఫీలింగ్. సినిమా రిలీజ్ తర్వాత నేను మాట్లాడతాను” అన్నారు కేకే. ఛాయాగ్రాహకుడు నాగేశ్ మాట్లాడారు. ఈ సినిమాకు సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

## హిట్ 4 హీరో అలా తెలిసింది.. ఏసీపీ వీరప్పన్‌గా చెన్నై సూపర్ కింగ్ ఫ్యాన్



హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న ప్రతి సినిమా కూడా ప్రేక్షకులకి మంచి కిక్ ఇస్తుంది. నాని నిర్మాణంలో ఈ చిత్రాలు రూపొందుతుండగా, ప్రతి సినిమా కూడా ఒకటిని మించి ఇంకోటి అనేలా ఉంది. హిట్1 లో విశ్వక్ సేన్ నటించగా, ఆ మూవీ చివరిలో హిట్ 2 హీరో అడివి శేష్ అని రివీల్ చేశారు. ఇక ‘హిట్ 2’ క్లైమాక్స్ తర్వాత సీన్‌లో ‘హిట్ 3’లో హీరోగా అర్జున్ సర్కార్ పాత్ర నేచురల్ స్టార్ నాని చేస్తున్నట్టు రివీల్ చేశారు. హిట్ 3 చిత్రం ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్స్ పడ్డాయి. మూవీ చూసిన వారందరు కూడా మూవీపై పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. ఇక ‘హిట్ 4’లో హీరోను ‘హిట్ 3’ ఎండింగ్‌లో చూపించడం విశేషం. ‘హిట్ 4’లో హీరో కార్తీ అని కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. కార్తీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలని హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ చేయడంతో ఆ విషయం బయటకు వచ్చింది. మూవీ లీక్స్‌పై దర్శకుడు శైలేష్ కొలను సోషల్ మీడియా వేదికగా కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే హిట్ 3 రిలీజ్ సందర్భంగా హిట్ 4 హీరోని అఫీషియల్‌గా ప్రకటించారు. సీపీ వీరప్పన్ పాత్రలో కార్తీ ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో సిల్వర్ స్క్రీన్ మీద రిపోర్ట్ చేయనున్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే%ా% ‘హిట్ 4’లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానిగా కార్తీ సందడి చేయనున్నారు. కార్తీ గతంలో చాలా సార్లు పోలీస్ ఆఫీసర్‌గా నటించాడు. మాస్ మహారాజ్ రవితేజ హీరోగా రాజమౌళి తీసిన ‘విక్రమార్కుడు సినిమాని ‘ఖాకి పేరుతో రీమేక్ చేశారు. ఈ సినిమా తెలుగులోనూ హిట్ అయ్యింది. త్వరలో విడుదల కానున్న ‘వా వాతియార్’లోనూ ఆయనది పోలీస్ రోల్. అందులో కామెడీ చేయనున్నారు. అయితే కార్తీకి తమిళంతో పాటు తెలుగులోను క్రేజ్ ఉంది. ఆయన చేస్తున్న హిట్ 4 చిత్రం తెలుగుతో పాటు తమిళంలో సందడి చేయనుంది.